మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

సింహగర్జన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పూడూరు, నవంబర్ 24: డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్కెపల్లి శ్రీనివాస్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో 'హలో మాల చలో హైదరాబాద్' వాల్‌పోస్టర్‌ను జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల నుంచి మాలలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సభ ద్వారా మన హక్కుల కోసం ప్రభుత్వానికి సందేశం పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రవి, రాజు, రత్నం, శివరాజ్, శేఖర్, సాయిలు, నర్సింహులు ఉన్నారు.

కులకచర్ల: డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి వెంకటేశ్ అన్నారు. ఆదివారం మాలల సింహగర్జన గోడపత్రికను ఇప్పాయిపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సింహగర్జనకు ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పరిగి డివిజన్ సలహాదారులు వెంకటయ్య, కులకచర్ల మండల ప్రధాన కార్యదర్శి నర్సింహులు, అంజిలయ్య, శ్రీశైలం, రాములు, నరేశ్, సాయిలమ్మ, చెన్నమ్మ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

కులకచర్ల, నవంబర్ 24 : రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీఎస్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించిన వెంటనే ఓపీఎంఎస్ నమోదు చేస్తారని వెంటనే డబ్బులు కూడా రైతుల ఖాతాలో పడుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, మాజీ అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, జలీల్, కులకచర్ల మాజీ ఎంపీటీసీ ఆనందం, గ్రామస్తులు చిన్నయ్య, కుమ్మరి వెంకటయ్య, ఉమాశంకర్, డైరెక్టర్ కొండయ్య, భూపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.

బంజారా సభకు తరలిన నాయకులు

కులకచర్ల, నవంబర్ 24 : బంజారా జాతీ సాంప్రదాయానికి రక్షకులుగా ఉంటూ జాతీ ఔన్నత్యం కోసం కృషి చేస్తామని టీఎస్‌జేఏసీ కన్వీనర్ కేతావత్ గాంగ్యానాయక్, టీజీయూఎస్ జిల్లా బాధ్యులు తిమ్యానాయక్ అన్నారు. గోర్‌మలావ్ వేదికగా ఏక్‌వాత్, ఏక్‌సాత్, ఏక్‌వాత్ నినాదంతో ముందుకు సాగుతామన్నారు. సంగారెడ్డి జిల్లా గుడితండాలో దేశవ్యాప్తంగా ఉన్న బంజారా, లంబాడీ జాతి ఐక్యత కోసం నిర్వహించిన సమ్మేళనానికి పరిగి నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం, విద్యలో, ఉద్యోగాల్లో బంజార జాతికి సమానవాటా ఇవ్వడంతో పాటు బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్, కాశీనాథ్ మహారాజ్, హతిరాం మహారాజ్‌ల ఆశయ సాధనకోసం అనునిత్యం అంకిత భావంతో పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలునాయక్, డాక్టర్ రాజూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

కులకచర్ల/పరిగి: పరిగి మండలం ఖుదావంద్‌పూర్‌లో గ్రామస్తులు ఐక్యంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినందుకు గాను తనవంతుగా రూ. 30వేలు సాయం అందిస్తున్నట్లు బీఎంపీ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్యానాయక్ తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో రాజన్న, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్, బీఎంపీ జిల్లా ఉపాధ్యక్షుడు నేనావత్ హరినాయక్, గ్రామ పెద్దలు గణేశ్, ఆనంద్, రవీందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి అదృశ్యం

హయత్‌నగర్, నవంబర్ 24 : రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరుకు చెందిన కామిరెడ్డి రాజేంద్ర ప్రసాద్(38) మణికొండ, నెక్నాంపూర్‌లో ఎన్ఎక్స్‌టీ ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఈనెల 21న రాత్రి 9.30 గంటలకు కంపెనీలో టెలికాలర్‌గా పనిచేసే స్వప్నకు రాజేంద్రప్రసాద్ ఫోన్‌చేసి తన కారు, తాళాలు, రెండు ఫోన్లు కారులోని ఉంచి హయత్‌నగర్‌లో పార్కింగ్ చేసి వెళ్తున్నాను చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఆందోళనకు గురైన కంపెనీ సభ్యులు రాజేంద్రప్రసాద్ గురించి చుట్టుపక్కల ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల వద్ద విచారించగా ఆచూకీ దొరకలేదు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

క్రేన్ ఢీకొని వ్యక్తి మృతి

చర్లపల్లి, నవంబర్ 24 : అతివేగంగా దూసుకువచ్చిన క్రేన్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. చర్లపల్లిలో నివాసముండే దొంతుకుర్తి భాస్కర్(42) ఆదివారం మధ్యాహ్నం షాపుకు వచ్చి సైకిల్‌పై ఇంటికి వెళ్తున్నాడు. పుక్కట్‌నగర్ ప్రభుత్వ పాఠశాల వద్దకు రాగానే అతివేగంగా దూసుకువచ్చిన క్రేన్ భాస్కర్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోండి

బాసుపల్లితో ఓటరు నమోదును పరిశీలిస్తున్న అధికారులు

దోమ, నవంబర్ 24: ప్రత్యేక ఓటర్ల నమోదును సద్వినియోగం చేసుకొని ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో మహేశ్ బాబు, డీటీ నర్సింహులు అన్నారు. మండల పరిధిలోని బాసుపల్లి గ్రామంలో పోలింగ్‌స్టేషన్ 14లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల నమోదును కార్య క్రమాన్ని వారు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా 18 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న వారితో పాటుగా జనవరి 1 నాటికి 18 సం వత్సరాలు పూర్తి చేసుకునే వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుతో పాటుగా అభ్యంతరాలు, సవరణల కోసం సైతం నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి త్రదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులు తాళలేక దంపతుల బలవన్మరణం

యాలాల, నవంబర్24: ఆర్థిక ఇబ్బం దులు ఓవైపు.. చేసిన అప్పులు మరోవైపు భారంతో దంపతులు పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన మండల పరిధిలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...యాలాల మండలం నాగసముం దర్ (నాగసారం) గ్రామానికి చెందిన మాసుల యాదప్ప(42), భార్య మాసుల జ్యోతి (38)లు వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు శ్రీలత (20), కుమారుడు సందీప్(12)లు ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం కూతురు శ్రీలత వివాహం కోసం, వ్యవసాయం కోసం కొంత అప్పులు చేశారు. ఆర్థిక భారంతో ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. గమనించిన స్థానికులు తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుల కూతురు శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల పోలీసులు తెలిపారు.

అతిగా మద్యం తాగి కూలీ మృతి

ధారూరు, నవంబర్ 24: అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. ఆదివారం ధారూరు పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూరు మండలం కుక్కింద గ్రామానికి చెందిన కొనింటి వెంకటయ్య (35) కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేవాడు. వెంకటయ్య మద్యం తాగి శనివారం రాత్రి మండల కేంద్రంలోని బుగ్గాపురం నర్సింహులు ఇంటిముందు చనిపోయాడని కుక్కింద గ్రామానికి చెందిన బోయ కిరణ్ మృతుడి తండ్రి కొనింటి అనంతయ్యకు తెలిపాడు. మృతి పై ఎటువంటి అనుమానం లేదని అతిగా మద్యం తాగడం వల్లనే తన కొడుకు మృతి చెందినట్లు తండ్రి అనంతయ్య ఫిర్యాదు చేసినట్లు ధారూరు పోలీసులు తెలిపారు.

డగ్స్‌ను సరఫరా .. ఇద్దరు అరెస్టు

కీసర, నవంబర్ 24: డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ముఠాను మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం..రాజస్థాన్ ప్రాంతానికి చెందిన నలుగురు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ పోలీసులు అహ్మద్‌గూడ, ఠాగూర్ పారమ్‌దామ్ కాలనీలో దాడిచేసి శాతన్‌రాం, జగదీశ్‌లను పట్టుకుని, వారి నుంచి డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు కమలేశ్, దినేశ్‌లు పరారయ్యారు. వీరంతా రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారు. వీరివద్ద నుంచి 10 గ్రాముల హెరాయిన్, బైక్, 4 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీ ప్రారంభం

దోమ, నవంబర్ 24: సమగ్ర కుటుంబ సర్వే ఆన్‌లైన్ డాటా ఎంట్రీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభించినట్లు ఎంపీడీవో మహేశ్‌బాబు తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఎలాంటి తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్ చేసే విధంగా ఎన్యూమరేటర్లను, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆయన సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్, ఆపరేటర్లు యాదయ్య, వెంకటేశ్, సురేశ్, రాములు, తరుణ్ పాల్గొన్నారు.

వికారాబాద్, నవంబర్ 24: ఆలంపల్లి లోని దుర్గామాత ఆలయంలో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన, శివలింగం ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సబితాఆనంద్, కౌన్సిలర్లు గోపాల్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్, మల్లేశం, సురేశ్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేట్రాక్‌పై పడి ట్రాలీ డ్రైవర్ మృతి

మారేడ్‌పల్లి, నవంబర్ 24: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నం. 7లో ఆదివారం తెల్లవారు జామున కుర్మ రాములు (54) అనే వ్యక్తి బ్యాటరీ వాహనం నడుపుకుంటూ వెళ్తుండగా ప్రమాదవశాత్తు ప్లాట్ ఫారం నుంచి జారి రైల్వేట్రాక్‌పై పడడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని..పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌వో మోహన్‌బాబు

కులకచర్ల, నవంబర్ 24 : మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వికారాబాద్ డీఎస్‌వో మోహన్‌బాబు పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు తీసుకు వచ్చిన ధాన్యాన్ని సక్రమంగా తూకం చేసి వాటి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి దాని ప్రకారం ట్యాబ్‌లలో రికార్డు చేయాలని సూచించారు. తప్పుడు లెక్కలు, రైతులు నష్టపోయేవిదంగా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యాన్ని నాణ్యతగా తీసుకురావాలని సూచించారు.

కుర్వ సంఘం నూతన కార్యవర్గం

కుర్వ సంఘం అధ్యక్షుడు భాస్కర్‌కు నియామకపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

కులకచర్ల, నవంబర్ 24 : మండల కుర్వసంఘం అధ్యక్షుడిగా భాస్కర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కుర్వ సంఘం సభ్యులు ఆదివారం కులకచర్లలో కార్యవర్గ సమావేశం నిర్వహించి మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భాస్కర్, ఉపాధ్యక్షుడిగా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా రెడ్డిపల్లి రాములును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కుర్వ సంఘం అభివృద్ధికి తమవంతు కృషిచేస్తామన్నారు. కుర్వలు అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని వారిలో చైతన్యం తీసుకువచ్చి వారి అభివృద్ధికి తమవంతుగా చేయూతనందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండవెల్కిచర్ల, ఘనాపూర్, కామునిపల్లి, సాల్వీడ్ గ్రామాలకు చెందిన కుర్వ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నేడు కోడెల బహిరంగ వేలం

వికారాబాద్, నవంబర్ 24 : అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి జాతరకు భక్తుల ద్వారా వచ్చిన చిన్న కొడెద్దులను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఆలయ ఈవో నరేందర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఆరు జతల కోడెలు బహిరంగ వేలం పాట ద్వారా రైతులకు, వ్యవసాయ దారులకు ఇవ్వనున్నారు. ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనాలని ఆలయ అధికారులు తెలిపారు.

నిలోఫర్‌లో కిడ్నాప్ కథ సుఖాంతం..

- నిందితుల అరెస్టు..
- పసి కందును తల్లికి అప్పగించిన పోలీసులు

కిడ్నాప్‌కు గురైన పసికందును తల్లి హసీనా బేగంకు అందజేస్తున్న ఏసీపీ సంజయ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు

సుల్తాన్‌బజార్, నవంబర్ 24: నీలోఫర్ దవాఖానలో నెల రోజుల పసికందు కిడ్నాప్ కథ సుఖాంతమైంది. ఘటన జరిగిన 24 గంటల్లోపు నిందితులను గుర్తించి నెల రోజుల పసికందును తల్లి చెంతకు చేర్చారు. ఆదివారం నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడుతో కలిసి వివరాలను వెల్లడించారు. గత నెల 25న జహీరాబాద్ ఏరియా దవాఖానలో హసీనా బేగం మగబిడ్డను జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డకు కామెర్లు ఉండటంతో వైద్య చికిత్స నిమిత్తం గత నెల 29న నిలోఫర్ దవాఖానలో చేర్పించారు. వైద్య చికిత్స అనంతరం ఈ నెల 23న వైద్యులు పసి కందును డిశ్చార్జి చేశారు. అదే సమయంలో ఏపీ, అనంతపురానికి చెందిన షాహీన్ బేగం, అబ్దుల్లా అలియాస్ వెంకటేశ్, రేష్మా అలియాస్ రేణుకలు మగబిడ్డను అపహరించాలని పథకం పన్ని నిలోఫర్‌కు వచ్చారు. వెంకటేశ్ దవాఖాన బయట ఉండగా, షాహీన్ బేగం నల్ల బుర్ఖా ధరించి డిశ్చార్జి కాగితాలపై సంతకాలు చేస్తున్న హసీనాబేగంను దారి మళ్లించి ఆమె వద్ద ఉన్న నెల రోజుల పసికందును అపహరించి ఆటోలో తీసుకెళ్లారు. బాలుడి తల్లి హసీనాబేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు తక్షణమే 5 బృందాలను రంగంలోకి దింపారు. మాసబ్ ట్యాంక్ వరకు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి.. ఎన్‌హెచ్ 44 హైవేపై కర్నూలుకు వెళ్తున్నట్లు గుర్తించి.. డీసీపీ అక్షంక్ష్ యాదవ్ గద్వాల ఎస్‌పీకి సమాచారం అందించారు. అతను గద్వాల పీఎస్, కర్నూలు హైవేపై ఉన్న మనపాడు, ఉండవల్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లను అప్రమత్తం చేశారు. ఉండవల్లి ఎస్ఐ చంద్రకాంత్ పుల్లూరు టోల్ ప్లాజా వద్ద మారుతీ ఓమ్నీ (ఏపీ 28 ఏవీ 0785)ను ఆపి తనిఖీ చేయగా నిందితులతో పాటు మగ శిశువు ఉన్నట్టు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని నాంపల్లి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే నాంపల్లి పోలీసులు ఉండవల్లి పీఎస్‌కు వెళ్లి మగ శిశువును తీసుకువచ్చి తల్లి హసీనా బేగంకు ఆదివారం ఏసీపీ సంజయ్ కుమార్ చేతుల మీదుగా అప్పగించారు. కేసును ఛేదించిన నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడును, బృందాన్ని డీసీపీ ,ఏసీపీ లు అభినందించారు.

GENERAL PUBLIC NOTICE

The General public is hereby informed that my client Sri Y. Venkatesh and Smt. V. Nagamani R/o Chandanagar, Hyderabad are intending to purchase the open plot No.6, in Sy.No . 89/3 AA1, Admeasuring 111.23 sq Meters, 133.04 sq. yards situated at ward No. 14, Block No.10 Alampally Village Vikarabad Municipality and Vikarabad District. Telangana state from one SMT. PATHUR MAMATHA W/o PATHUR ANANTHI aged about 23 years Occ: house wife, R/o, H.No. 2-44, kondapurkalan village, Dharur mandal Vikarabad district. if anyone have any objection including (the family members of Smt. Pathur Mamatha) in respect of above plot No.6 You contact me within the 7 days from the date of this General Public notice.

CH.VENKATESH, B.Com, LLB,
Advocate, R/O: Opp. Thirumal Hills Colony, S.A.P College Road, Ramaiah guda Vikarabad mandal & District Mobile No: 9160750916
Date.23-11-2024

షాపింగ్‌కు వెళ్తుండగా ఢీకొట్టిన వాహనం
భార్య మృతి , భర్తకు గాయాలు

జీడిమెట్ల, నవంబర్ 24 : ద్విచక్ర వాహనాన్ని ఐచర్ వాహనం ఢీ కొట్టడంతో భార్య మృతి చెందగా, భర్తకు గాయాలయ్యాయి. ఈ సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఐ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం..రాజీవ్‌గాంధీ నగర్‌లో నివాసం ఉండే నాగరాజు, సిప్రారాణి త్రిపాఠి (28) భార్యాభర్తలు. వీరికి సంవత్సరం క్రితం వివాహం జరిగింది. శనివారం రాత్రి భార్యా భర్తలిద్దరూ షాపింగ్ కోసం యాక్టీవాపై భుజంగా పైపులైన్ రోడ్డు ద్వారా సుచిత్ర వైపు వెళ్తున్నారు. రంగా,భుజంగా సినిమా థియేటర్ దాటగానే వెనక నుంచి వచ్చిన ఐచర్ (టీఎస్ 08 యూ ఎల్ 0528) వీరి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో భర్త ఎడమ వైపునకు పడగా భార్య సిప్రారాణి కుడి వైపునకు పడి తలపై నుంచి వెనక టైరు వెళ్లగా అక్కడికి అక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాయుడు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. డ్రైవర్ రాజుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

విశ్రాంత ఉద్యోగి ఆత్మహత్య

ఎల్బీనగర్, నవంబర్ 24: ఓ విశ్రాంత ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కొత్తపేట, మోహన్‌నగర్‌కు చెందిన నాలికల నర్సింహా (76) మిధానిలో స్టోర్‌కీపర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. అయనకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నా రు. ప్రస్తుతం మోహన్‌నగర్‌లోని పెద్ద కుమారుడు నాలికల రాజు వద్ద ఉంటున్నాడు. అయితే.. శనివారం రాత్రి నర్సింహా.. గదిలోని సీలింగ్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కుటుంబ సభ్యులు గమనించి సీలింగ్ నుంచి కిందకుదించి బెడ్‌పై పడుకోబెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే నర్సింహా కూతురు కల్పన తన తండ్రి మరణంలో అనుమానాలు ఉన్నాయని, విచారించి చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★నేను సిద్ధం శ్రీనివాస్ S/o. బిచ్చమయ్య. నా CB SHINE బైక్ 2010 మోడల్, AP28 DF 9866 RC బుక్ ఆర్టీసీ బస్సులో పోయినది. దొరికిన వారు 7013252628 నెంబర్‌కు తెలుపగలరు.
NT-338807

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కొడుకుల నుంచి రక్షణ కల్పించండి

ఆస్తి కోసం చంపాలని చూస్తున్నారు..హెచ్‌ఆర్‌సీఐకి ఫిర్యాదు చేసిన బాధితుడు



దారా మౌనికకు వినతి పత్రం ఇస్తున్న వృద్ధుడు శంకరయ్య

దుండిగల్, నవంబర్ 24: ప్రస్తుత కాలంలో మానవత్వం మంట కలిసిపోతున్నది. తనవారు అనుకునేవారే కాటికి పంపేందుకు వెనకాడటంలేదు. ఆస్తి కోసం కన్నబిడ్డలు ఎంతకైనా తెగిస్తున్నారు. కని, పెంచి, పోషించి ప్రయోజకులను చేస్తే, మలి వయస్సులో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాల్సిన కొడుకులే కాలయములై దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ఘటన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్‌లో చోటుచేసుకున్నది. హెచ్‌ఆర్‌సీఐ,మేడ్చల్ జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనిక తెలిపిన వివరాల ప్రకారం...దుండిగల్ గ్రామానికి చెందిన కొత్తపేట శంకరయ్య(94) ఆదివారం తనకు, తన భార్యకు కన్న కొడుకుల నుండి రక్షణ కల్పించాలంటూ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా(హెచ్‌ఆర్‌సీఐ) ప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నారు. దీంతో సంస్థ మేడ్చల్ జిల్లా ఉమెన్ పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ దారా మౌనికకు విషయం తెలుపగా ఆదివా రం ఆమె స్వయంగా శంకరయ్య ఇంటికి వెళ్లగా అతను వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ.. ఆస్తుల కోసం తన కొడుకులు కె.మల్లేశ్, నాగేశ్‌లు తమను శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారని, ఇప్పటికే తమపైన మూడుసార్లు హత్యాయత్నం చేశారని తెలిపారు. తనకు, తన భార్యకు కనీస అవసరాలు నిమిత్తం చూ డకుండా అన్యాయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విలపించారు. కనీస అవసరాలైన తిండి, బట్ట మొదలగు వసతులు కల్పిస్తూ తగు న్యాయం చేయాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962